ఫ్యాను జోరుకు సై'కిల్'



జగన్ సభలో సత్తాచాటిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు

- జీజేపీ, జనసేనతో జతకట్టినా, అంతర్గతంగా కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకున్నా లాభపడని టీడీపీ
- వైఎస్సార్‌సీపీ అసంతృప్తులకు పచ్చ కండువా వేసినా కనిపించని గెలుపు అవకాశాలు
- టీడీపీ చిల్లర రాజకీయాలను చూసి నవ్వుకుంటున్న ప్రజలు
- వైఎస్సార్‌సీపీ స్థాయిని తెలియజెప్పిన సీఎం జగన్ సభ

నగరి: నియోజకవర్గంలో ఫ్యాన్ ధాటికి సై'కిల్' అయిపోయింది. కూటమి అంటూ బీజేపీ, జనసేనతో జతకట్టినా, అంతర్గతంగా కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకున్నా, టీడీపీలోకి వైఎస్సార్‌సీపీ అసంతృప్తులను చేర్చుకున్నా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సంక్షేమ బలం ముందు గతంలో హామీలు ఇచ్చి మోసం చేయడంతో టీడీపీ తేలిపోతోంది. నగరి, పుత్తూరు, విజయపురం, నింద్ర, వడమాలపేట మండలాల్లో భారీగా టీడీపీలోకి వలసలు అంటూ డప్పు కొట్టుకుంటూ టీడీపీ నేతలు మనసును కుదుటపరచుకున్నారు. కానీ టీడీపీ నేత తీరు నచ్చక వెళ్లిన వారు సొంత గూటికే మళ్లీ వెళ్లిపోతుండడంతో ఆ ఆనందం కూడా పచ్చతమ్ముళ్లకు ఎక్కువసేపు నిలవడం లేదు.

విశ్వసనీయత లేని టీడీపీ మేనిఫెస్టో..

టీడీపీకి బలాన్ని చేకూర్చేలా ఎలాంటి ప్రయోజనకరమైన పనులు టీడీపీ పాలనలో జరగకపోవడంతో ప్రజల్లోకి వెళ్లి తాము చేసే మేనిఫెస్టో ఆధారంగా మాత్రమే ఓట్లు అడిగే పరిస్థితి ఉంది. అయితే విశ్వసనీయత లేకపోవడంతో టీడీపీ మేనిఫెస్టో అంటేనే అదో చిత్తుకాగితంలా జనం తీసిపారేస్తున్నారు. తమ పాలనలో పలానా అభివృద్ధి పనులు చేశామని సాక్ష్యాలతో సహా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చూపుతుంటే, తమ పాలనలో చేసిన అభివృద్ధి ఇదీ అని టీడీపీ నేతలు చెప్పలేకపోతున్నారు. దీంతో ప్రజల విశ్వాసం పొందడంలో విఫలమయ్యారు. మంత్రి రోజా సోదరులు అవినీతికి పాల్పడ్డారంటూ టీడీపీ నేతలు చేసిన ప్రచారం కూడా ఎన్నికల ప్రయోజనాల కోసం టీడీపీ చేసిన ప్రచారంలో భాగమే అని తేటతెల్లం కావడంతో ఆ కోణంలోనూ ఓట్లు పడే అవకాశం లేకుండా పోయింది. మరోవైపు మంత్రి ఆర్కేరోజా చేసిన సేవా కార్యక్రమాలు ఆమెకు బలాన్ని చేకూరుస్తుంటే, టీడీపీ అభ్యర్థి భానుప్రకాష్ చుట్టూ ఉన్న వారిలో నేరచరితులు ఎక్కువగా ఉండడం ఆ పార్టీకి భారీ నష్టం కలిగించే అవకాశం ఉంది. మంత్రి రోజా ఎక్కువగా ఆస్తులు సంపాదించారని ఎల్లో బ్యాచ్ ప్రచారం చేసి లాభపడుతామన్న దశలో టీడీపీ అభ్యర్థి ఎన్నికల అఫిడవిట్‌లో పొందుపరిచిన ఆస్తులను చూశాక అందరికీ కళ్లు బైర్లు కమ్మాయి. గాలి భానుకే ఎక్కువ ఆస్తులు ఉన్నట్లు చూపారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ఏవీ నెరవేర్చలేదని ప్రజలకు చెప్పి ఓట్లు పొందుదామని ఆ దిశలో వెళ్తే హామీల గురించి టీడీపీ నేతలు మాట్లాడుతున్నారని జనం వెటకారంగా నవ్వుకుంటున్నారు. ఈ దశలో పుత్తూరులో జరిగిన సీఎం జగన్ సభ వైఎస్సార్‌సీపీ బలమేంటో ప్రత్యక్షంగా తెలియజెప్పింది. దీంతో రోజమ్మ గెలుపు ఇప్పటికే కంఫర్మ్ అయింది.

వైఎస్సార్‌సీపీలోకి టీడీపీ, జనసేన నేతలు



మంత్రి రోజా సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన జనసేన, టీడీపీ నాయకులు

పుత్తూరు: మండల పరిధిలోని తడుకు గ్రామానికి చెందిన జనసేన, టీడీపీ నాయకులు శుక్రవారం మంత్రి ఆర్కే రోజా సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. స్థానిక వైస్సార్‌సీపీ నాయకులు ప్రభురాజు, గంగాధరం ఆధ్వర్యంలో జనసేన నాయకులు పరశురామ్, లక్ష్మయ్య, టీడీపీకి చెందిన సురేష్‌కు మంత్రి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పరశురామ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు. జగనన్న సైనికురాలిగా పనిచేస్తున్న మంత్రి రోజమ్మ గెలుపునకు కృషి చేస్తామని స్పష్టం చేశారు.

మంత్రి రోజాకు ప్రబోధ సేవాసమితి మద్దతు



మంత్రి రోజాకు మద్దతు పలుకుతూ గ్రంథం అందిస్తున్న ప్రబోధ సేవాసమితి సభ్యులు

నగరి: త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి వారు మంత్రి ఆర్కేరోజాకు మద్దతు ప్రకటించారు. శనివారం మంత్రిని ఆమె నివాసంలో కలిసిన వారు శ్రీ క్రోధి నామ సంవత్సర త్రైత సిద్ధాంత ఉగాది తెలుగు క్యాలెండర్‌ను మంత్రి ఆవిష్కరింపజేశారు. త్రైత శకం తెలుగు క్యాలెండర్లను అందరికీ అందజేశారు. మంచి పనులు చేస్తున్న మంత్రి రోజాకు తమ మద్దతును ప్రకటిస్తున్నట్లు సేవా సమితి వారు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ త్రైత సిద్ధాంత భక్తులు వైఎస్సార్‌సీపీకి మద్దతు పలకడం చాలా సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి నగరి సభ్యులు, భక్తులు చంద్రబాబు, ఉదయ్, లత, వాణీశ్రీ, రెడ్డెమ్మ, చాముండేశ్వరి, చలపతి, హర్షవర్ధన్, విమలమ్మ, నాగమ్మ, చిట్టెమ్మ తదితర సభ్యులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీని ఆదరించండి



ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి రాకేష్‌రెడ్డి

నగరి: కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తే ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని ఆ పార్టీ నగరి అభ్యర్థి రాకేష్ రెడ్డి అన్నారు. ఏకాంబరకుప్పంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన వెంట స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్లుప్తంగా

మురాద్‌ఖాన్‌కు నివాళి



మురాద్ ఖాన్ (ఫైల్)

పెనుమూరు(కార్వేటినగరం): మండల కోఆప్షన్ సభ్యులు మురాద్ ఖాన్ శుక్రవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం ఆయన స్వగ్రామం పెనుమూరులో అంత్యక్రియలు జరిగాయి. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహాసముద్రం జ్ఞానేంద్ర రెడ్డి గ్రామానికి వెళ్లి మురాద్ మృతదేహానికి నివాళి అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడిగా మురాద్ ఖాన్ సేవలు అందించారు. గతంలో పెనుమూరు నూరానీ మసీద్ ముత్తువళిగా పని చేశారు. మురాద్ మృతి పార్టీకి తీరని లోటని జిల్లా ప్రధాన కార్యదర్శి మహాసముద్రం దయాసాగర రెడ్డి, ఎంపీపీ హేమలతరెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు దొరస్వామి అన్నారు. వారి వెంట మండల కన్వీనర్ విజయ కుమార్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు గోవింద రెడ్డి, నియోజకవర్గ అధికార ప్రతినిధి కంచర్ల చక్రవర్తి నాయుడు ఉన్నారు.

నిర్భయంగా ఓటు వేయండి



కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

శ్రీరంగరాజపురం: ఓటర్లు స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని మండలంలోని 49 కొత్తపల్లిమిట్టలో కేంద్రబలగాలు, తమిళనాడు పోలీసులతో కలసి స్థానిక ఎస్‌ఐ రాజాకుళ్లాయప్ప కవాతు నిర్వహించారు. ఎస్‌ఐ మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలని ప్రజలకు సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, ప్రశాంతంగా ఓటు వేసి వెళ్లాలని సూచించారు. అనంతరం తయ్యూరు, పుల్లూరు క్రాస్ రోడ్డు, ముద్దుకుప్పం గ్రామాల్లో కవాతు నిర్వహించారు.

క్లిష్ట పరిస్థితుల్లో వైఎస్సార్‌సీపీ అండ



కరోనాలో నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి (ఫైల్)

కార్వేటినగరం: ప్రపంచవ్యాప్తంగా విస్తరించి ప్రజలను ప్రాణభీతితో వణికించిన కోవిడ్–19 సమయంలో ప్రజలకు సీఎం జగన్ అండగా నిలిచారు. వలంటీర్లు సైతం ప్రాణాలకు తెగించి ప్రజలకు సేవలు అందించారు. లాక్‌డౌన్‌తో కనీసం నిత్యావసర సరుకులు కూడా దొరకని సమయంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకులు సేవాభావంతో రూ.లక్షలు వెచ్చించి నిత్యావసర సరుకులతో పాటు కూరగాయలు, మాస్కులను అందించి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. చంద్రబాబు ఆనాడు ఆంధ్రావైపు కన్నెత్తి చూడలేదు. నేడు అధికారం కోసం కోట్లు వెచ్చిస్తున్న జీడీనెల్లూరు నియోజకవర్గం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కనీసం తమ సొంత గ్రామాన్ని కూడా పట్టించుకోలేదు. తమిళనాడులో తలదాచుకుని నేడు ఓట్ల కోసం వచ్చారని మండిపడుతున్నారు. కరోనా కష్టకాలంలో ఆదుకున్న వారికే తమ మద్దతు అని పలువురు చెబుతున్నారు.

నేను ఎమ్మెల్యే అయితే..

అభివృద్ధిని కొనసాగిస్తా



- జగనన్న సహకారంతో ఎంతో ప్రగతి సాధించా
- నగరి ప్రతిష్టను ఇనుమడింపజేశా
- భారీ మెజారిటీతో విజయం సాధిస్తా
- 'సాక్షి'తో మంత్రి ఆర్కేరోజా

నగరి: 'మీ ఇంటి ఆడపడుచుగా నన్ను రెండుసార్లు గెలిపించారు. మీకు ఎప్పుడూ అందుబాటులో ఉంటా అని ఇచ్చిన మాట మేరకు నగరిలోనే ఇల్లు కట్టుకున్నా. నా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉన్నా..ఎన్నికలప్పుడు మాత్రమే కనిపించే నాయకుల్లా కాకుండా ఐదేళ్ల పాటు నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి వెళ్లి అక్కడి పరిస్థితులు, సమస్యలు తెలుసుకుని పరిష్కరించా. నేను ఎమ్మెల్యే అయిన తరువాత నగరి ఎంత అభివృద్ధి చెందిందో ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి. మరోసారి నన్ను గెలిపించేందుకు ప్రజలు కూడా సిద్ధంగా ఉన్నారు'' అంటూ మంత్రి రోజా పలు విషయాలు సాక్షితో ముచ్చటించారు.

ప్రశ్న: గెలుపుపై మీకున్న నమ్మకం

జవాబు: ప్రజలు నాకు అధికారం ఇస్తే బాధ్యతగా నడుచుకున్నా. ఐదేళ్లలో నేను చేసిన అభివృద్ధిని ప్రతి ఇంటికీ వెళ్లి సాక్ష్యాలతో సహా వివరించా. నగరి నియోజకవర్గంలో ప్రశాంతతకు చోటు కల్పించా. దశాబ్ద కాలంగా పరిష్కారం కాని సమస్యలను పరిష్కరించా. అందుకే నేడు నాకు మాత్రమే ఓటు వెయ్యాలని అభిమానంతో అడుగుతున్నా.

ప్రశ్న: ప్రజలకు మీరిచ్చే సందేశం

జవాబు: నేను ప్రజలను ఒక్కటే కోరుకుంటున్నా. గతంలో తాగునీటి కోసం మహిళలు నెలకు నాలుగు సార్లు రోడ్డెక్కేవారు. ప్రస్తుతం ఆ పరిస్థితి లేకుండా చేశాను. కోవిడ్ సమయంలో ప్రభుత్వం ద్వారా ట్రస్టు ద్వారా అండగా నిలిచి, నియోజకవర్గంలోనే క్వారంటైన్ ఏర్పాటుచేసి వారి ప్రాణాలు కాపాడాను. నా ఆలోచనలకు ప్రజల సహకారం తోడైతే రాష్ట్రంలో నగరికి ఒక ప్రత్యేక స్థానం ఉంటుంది.

ప్రశ్న: మీరు చేసిన అభివృద్ధి పనులు కొన్ని చెప్పగలరా ?

జవాబు: ప్రభుత్వ కార్యాలయాలు తెప్పించా. దేశమ్మ ఆలయ పునర్నిర్మాణం, చాలా అభివృద్ధి పనులు చేయడం జరిగింది. పుత్తూరు, వడమాల పేట మండలాలను తిరుపతి జిల్లాలో కలపడం జరిగింది. నియోజకవర్గంలో రూ.492 కోట్ల మేర అభివృద్ధి పనులు చేపట్టాను. రూ.1520 కోట్ల మేర సంక్షేమం అందించాను.

ప్రశ్న: ఇంకా మీరు చేయదలచుకున్న అభివృద్ధి పనులు ?

జవాబు: శిల్పారామం, టూరిజం డెవలప్ మెంట్ కార్పొరేషన్ ద్వారా ఫ్యామిలీ రెస్టారెంట్, కీళపట్టు మార్గంలో కుశస్థలి నదిపై వంతెన, బుగ్గ ఆలయం వద్ద టీటీడీ కల్యాణ మండపం వీటికి ఇప్పటికే అనుమతుల మంజూరై, స్థల సేకరణ పూర్తయింది. శంకుస్థాపన కూడా జరిగింది. అలాగే క్రీడామైదానాల అభివృద్ధికి ప్రత్యేక పథక రచన పూర్తయింది. ఫ్లడ్ లైట్స్, మినీ స్టేడియం ఏర్పాటు చేయిస్తా. సుమారు రూ.100 కోట్లు నిధులతో చేపట్టాల్సిన ఆ పనులన్నింటినీ పూర్తి చేస్తా.

ప్రశ్న: గెలుపుపై మీకున్న నమ్మకం ?

జవాబు: నగరి ప్రజలే నమ్మకం. వారెప్పుడూ నన్ను పరాయి వ్యక్తిగా చూడలేదు. వాళ్ల ఇంటిలో ఒక వ్యక్తిగానే భావిస్తారు. సాయం అంటూ నా వద్దకు వచ్చిన ప్రతి ఒక్కరికీ సాయం అందించా. గత 35 ఏళ్లలో ఏ నాయకుడు నగరిలో చేయనటువంటి అభివృద్ధి పనులు నేను చేసి చూపించా. మంచి చేసేవారికి ప్రజలు ఎప్పుడూ అండగా ఉంటారని మోసానికంటే విశ్వసనీయతకు ఎక్కువ విలువిస్తారని నాకు గట్టి నమ్మకం.

ప్రశ్న: వైఎస్సార్‌సీపీ నుంచి నాయకులు కొందరు టీడీపీలో చేరారు కదా?

జవాబు: అవును, వాళ్లు పార్టీలో పదవులు అనుభవించి పార్టీకి వెన్నుపోటు పొడిచి స్వార్థ ప్రయోజనాల కోసం వెళ్లినవారే. ఎవరూ ప్రజల సమస్యలపైనో, గ్రామాల్లో అభివృద్ధి పనులు జరగలేదనో వెళ్లలేదు. సంఘ విద్రోహులు, వెన్నుపోటుదారులు, గంజాయి స్మగ్లర్లు, పీడీ యాక్ట్ ఉన్నవారు, హత్యాయత్నం కేసుల్లో ఉన్నవారు, బైక్ దొంగలు టీడీపీ వైపు ఉంటే విశ్వసనీయత కలిగిన ప్రజలు నావైపు ఉన్నారు. ప్రజలే మా బలం.

చరిత్రలో నిలిచిపోయేలా అభివృద్ధి



కార్వేటినగరం పెద్ద దళితవాడలో ప్రచారం చేస్తున్న ప్రతిభా గాంధీ

కార్వేటినగరం: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చరిత్రలో నిలిచిపోయేలా అభివృద్ధి, సంక్షేమ పాలన అందించారని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి కుమార్తె ప్రతిభా గాంధీ అన్నారు. శనివారం మేజర్ పంచాయతీ కార్వేటినగరం దళితవాడలో ఎంపీపీ లత,సర్పంచ్ ధనుంజయవర్మ, ఉప సర్పంచ్ శాంతి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ లత మాట్లాడుతూ ప్రతి నెల ఒకటో తేదీన తెల్లవారుజామున తలుపు తట్టి పింఛన్లు అందించిన ఏకైక ప్రభుత్వం వైఎస్సార్‌సీపీనే అని అన్నారు. మండలంలో సుమారు రూ.500 కోట్లకు పైగా ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలకు వెచ్చించిందన్నారు. ఫ్యాన్‌గుర్తుపై రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి కళత్తూరు కృపాలక్ష్మిని, ఎంపీ అభ్యర్థి రెడ్డెప్పను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ, శేషాద్రి, దొరబాబు, మురళి, కట్ల రవిరెడ్డి, ఆరుముగం, శివప్రకాష్‌మొదలియార్, ధనశేఖర్‌యాదవ్ పలువురు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వాన్ని ఆదరించండి



నింద్రలో ప్రచారం చేస్తున్న నాయకులు

నింద్ర: ఫ్యాన్ గుర్తుకు ఓటేసి నగరి ఎమ్మెల్యేగా రోజమ్మను గెలిపించాలని సర్పంచ్ బాబురెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రమైన నింద్రలో ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని బీసీ కాలనీలో ఇంటింటికీ ప్రచారం చేశారు. సీఎం జగనన్న అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. అదేవిధంగా హరిజన వాడలో రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి శ్యామ్‌లాల్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శుభ, మాజీ సర్పంచ్ రేవతి, జిల్లా పార్టీ కార్యదర్శి మేరీ, నాయకులు శివలింగా ఆచారి, శివలింగారెడ్డి, సుబ్రమణ్యాయాదవ్, సురేష్, దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

మరోమారు జగనన్నను ఆశీర్వదించండి





తిరుమళరాజుపురంలో ప్రచారం చేస్తున్న నాయకులు, ఆముదాలలో ..



శ్రీకావేరిరాజుపురంలో ..

పాలసముద్రం: సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే ప్రజలు మరోసారి జగనన్నను సీఎం చేసుకోవాలని, అందుకు ప్రతి ఓటరూ ఫ్యాన్ గుర్తుపై రెండు బటన్లు నొక్కాలని మండల కన్వీనర్ తులసి యాదవ్, వైస్ ఎంపీపీ శేఖర్ యాదవ్, జెడ్పీటీసీ సభ్యుడు అన్బళగన్ తెలిపారు. శనివారం ఎన్నికల ప్రచారం ముగింపు దశకు చేరడంతో ఆముదాలలో సర్పంచ్ అనురేఖ, సింగిల్‌విండో డైరెక్టర్ లిల్లీతో కలసి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేపట్టారు. తిరుమలరాజుపురంలో సర్పంచ్ జీవిత, మాజీ సర్పంచ్ షణ్ముగరెడ్డి ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేయాలని కరపత్రాలు అందించారు. వనదుర్గాపురంలో ఆర్బీకే చైర్మన్ పోలయ్య, సర్పంచ్ ఎన్నికల ప్రచారం చేపట్టారు. శ్రీకావేరిరాజుపురంలో సింగిల్ విండో చైర్‌పర్సన్ గాలి జ్యోతి, సర్పంచ్ మహేష్ బాబు ఫ్యాన్ గుర్తుకు ఓటేసి కృపాలక్ష్మిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. పాలసముద్రంలో ఎంపీటీసీ గోవిందరాజు, సర్పంచ్ అయ్యప్ప ఎన్నికల ప్రచారం ముమ్మరంగా చేపట్టారు. వెంగళరాజుకుప్పంలో వైస్ ఎంపీపీ 2 పుష్ప, సర్పంచ్ లిల్లీ ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. అలాగే బాలకృష్ణాపురం సర్పంచ్ శోభ, త్యాగరాజు పార్టీ కార్యకర్తలతో కలసి ఎన్నిక ప్రచారం చేపట్టారు.

నాడు అధ్వానం.. నేడు ఆదర్శం..



టీడీపీ పాలనలో నాగరాజకుప్పం రోడ్డు



వైఎస్సార్‌సీపీ పాలనలో నాగరాజకుప్పం రోడ్డు

నాడు: టీడీపీ పాలనలో చెట్ల కిందే విద్యార్థులకు చదువులు





నేడు: వైఎస్సార్‌సీపీ పాలనలో అత్యాధునిక కుర్చీలు, డిజిటల్ విద్య

తెలుగుదేశం పార్టీ పాలనలో ఏ రంగంలో చూసినా అంతా అవినీతి మయం. అభివృద్ధికి ఆమడ దూరం. ధర్నాలు, నిరసనలు, కరువు కాటకాలే దర్శనమిచ్చాయి. ప్రస్తుత ప్రభుత్వం వచ్చాక పరిస్థితులు మారాయి. నగరి నియోజవర్గం అభివృద్ధి చెందింది అని గర్వంగా చెప్పుకునే స్థాయికి ప్రజల జీవన ప్రమాణాలు పెరిగాయి. అందుకు ఇవే సాక్ష్యాలు..

–నగరి



టీడీపీ పాలనలో ఆస్పత్రి అరుగు మీదే పడుకోబెట్టి చికిత్స అందిస్తున్న వైనం



నేడు.. ఆస్పత్రిలో ఏర్పాటైన అత్యాధునిక బెడ్లు




టీడీపీ పాలనలో పెన్షన్ సక్రమంగా రాలేదని నిరసనలు



వైఎస్సార్‌సీపీ పాలనలో ఇంటి వద్దే పెన్షన్ అందిస్తున్న వలంటీర్



ఐదేళ్ల టీడీపీ పాలనలో నిర్మించిన టిడ్కో గృహాలు



ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో నిర్మించిన గృహాలు